తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
13 మార్చి 2026
పేజీలు : 12
Follow :

## నాగర్ కర్నూల్ జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలి

**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు**




నాగర్ కర్నూల్, మార్చి 12 (జనంసాక్షి) : ప్రజా పాలనలో నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేస్తే జిల్లా అభివృద్ధి వేగంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేసి, నాగర్ కర్నూలు జిల్లాకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజా పాలనను ఆదర్శంగా నిలపాలని మంత్రి ప్రజా ప్రతినిధులు, అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సభ్యులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సును రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ దేవ సహాయం, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు విధానం, ప్రజలకు అందించాల్సిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ అవగాహన సదస్సులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పది అంశాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు.

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల మూడు మాసాల కాలం పూర్తి చేసుకుందని, ఇప్పటికే గ్రామాలు పట్టణాల్లో ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ సంక్షేమ పథకం లభించేందని, మిగతా8లో

## ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్



మెదక్, మార్చి 12 (జనం సాక్షి) : అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్, ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డి .వి శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస రావు గురువారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ కే రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబు, డిపిఆర్ఓ సిబ్బందితో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్, జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ రామచంద్ర రాజు,ఏపీఆర్ఓ బాబు, ఫోటోగ్రాఫర్ ప్రదీప్ ను, సమాచార శాఖ సిబ్బంది ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, నోడల్ అధికారి శ్రీనివాస్ , సంబంధించిన ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 12 (జనం సాక్షి): ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మెదక్ జనరల్ ఆసుపత్రి లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ బాలికలందరికీ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మిగతా8లో



## బై పాస్ రోడ్ విస్తరణ పనులను పరిశీలించిన జగ్గారెడ్డి

బైపాస్ రోడ్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచన

సంగారెడ్డి టౌన్ మార్చి 12 (జనం సాక్షి) సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ కోసం జరుగుతున్న పనులను జగ్గారెడ్డి గురువారం పరిశీలించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ వరకు నడుచుకుంటూ వెళ్లి పనులు జరుగుతున్న తీరును నిర్మాణ మిగతా8లో

## సమన్వయంతో పని చేయాలి




మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 12 (జనం సాక్షి): ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు, సర్పంచులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నోడల్ అధికారి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వనంచేసి , తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ హే.. తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. పట్టణ ,గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక బృహత్కర కార్యక్రమం ఇది అని అన్నారు. గ్రామ సర్పంచులు గ్రామం నాది అనే స్వభావాన్ని కలిగి ఉండాలన్నారు. 99 రోజుల్లో అనేక కార్యక్రమాల చేపడుతునట్లు చెప్పారు. సుబిక్షమైన పట్టణ ,పల్లెల కోసం నిరంతరం మిగతా8లో

# మెదక్ గురుకుల పాఠశాలలో దారుణం

లేబర్ పని చేసే వాళ్లకు... నల్ల ముఖాలకు చదివేందుకు

ఏఎన్ఎం ఆశాజ్యోతి అవమానకర వ్యాఖ్యలు

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి12 (జనం సాక్షి):



మెదక్ పట్టణంలో ఉన్న (తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్) పాఠశాలలో దారుణం చోటుచేసుకుంది.. మనస్విని అనే విద్యార్థి ఆ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది.. విద్యార్థిని తల్లిదండ్రులు నల్లగా ఉన్నారని... జంగిల్ నుంచి పట్టుకొచ్చారు అని.. లేబర్ పని చేసే వాళ్ళు అని ఇలాంటి తల్లిదండ్రుల పిల్లలకు టీసి ఇచ్చి పాఠశాల నుంచి పంపించేయాలని అవమానకర వ్యాఖ్యలు చేశారు.. పాఠశాల ప్రిన్సిపాల్ తార సింగ్, పాఠశాలలో పని చేసే నర్సస్ ఆశాజ్యోతి.. దీంతో విద్యార్థిని మనస్విని ఆమె తల్లిదండ్రులు ఎల్లం, జ్యోతి మెదక్ కలెక్టర్‌కు చేరుకుని కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తేదీన కిడ్నీ స్టోన్ సమస్యతో బాధపడ్డనాని తెలిపింది. దింతో పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందిం చడంతో తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని మెదక్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లారు. అనంతరం కిడ్నీ స్టోన్ నొప్పి తగ్గిన వారం రోజుల తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు తీసుకెళ్లగా పాఠశాలలో పనిచేసే నర్సు ఆశాజ్యోతి ఇతర సిబ్బంది విద్యార్థినిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విద్యార్థిని మనస్విని తెలిపింది. ఇంకా మూడు సంవత్సరాలు పాఠశాలలోనే చదవాలని ఎలా చదువుతావో చూస్తామని భయపెట్టిస్తున్నారని విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేసింది. అంతేకాకుండా అనారోగ్యానికి గురై వాంతులు చేసుకున్న సందర్భంలో కూడా తన పట్ల నర్సు ఆశాజ్యోతి దురుసుగా ప్రవర్తించారని విద్యార్థని బోరున విలపించింది.. అలాగే తనతో పాటు చదువుకునే విద్యార్థుల ముందు పాఠశాలలో పనిచేసే నర్సు ఆశాజ్యోతి తన తల్లిదండ్రులను కూడా కించపరిచేలా అవమానకర వ్యాఖ్యలు చేసిందని తెలిపింది. తదనంతరం మార్చి ఆరవ తేదీన విద్యార్థిని ఆమె తల్లిదండ్రులు పాఠశాలకు తీసుకెళ్లగా కిడ్నీ స్టోన్ పూర్తిగా తగ్గిన తర్వాతనే పాఠశాలకు రావాలని పాఠశాల ప్రిన్సిపల్ చెప్పడంతో ఇంటికి వెళ్లారు.. ఇరవై రోజుల నుండి తను ఆరోగ్యం గా ఉన్నానని పాఠశాలకు వెళ్తానని చెప్పినప్పటికీ కూడా తనను పాఠశాలకు రానివ్వడం లేదని విద్యార్థిని కన్నీరు మున్నిరయింది. తన కూతురూను పాఠశాలలో చేర్పించేలా చూడాలని కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు తమ గోడును విద్యార్థిని మనస్విని,తల్లిదండ్రులు ఎల్లం జ్యోతి చెప్పుకున్నారు.

# బండపోతుగల్‌లో మద్యపాన నిషేధం కోసం యువత తీర్మానం..

వార్డ్ మెంబర్ల సమక్షంలో గ్రామ సర్పంచ్‌కి వినతి....

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కోటాల రవి....

చిలప్ చేడ్, 12 మార్చి జనంసాక్షి : మండల పరిధిలోని బండపోతుగల్ గ్రామంలో గురువారం నాడు అంబేద్కర్ యజన సంఘం అధ్యక్షులు కొట్టాల రవి అధ్యక్షతన సంఘ సభ్యులు, గ్రామ వార్డ్ మెంబర్లు కోటాల రాములు, తలారీ నర్సమ్మ, మాజీ సర్పంచ్ నీరుడి ఇస్తారీ, మాజీ ఉపసర్పంచ్ మాంధ పురం మాణిక్యం గ్రామ యువత 30మంది కలిసి బండపోతుగల్ గ్రామంలో మద్యం అమ్మకూడదని గ్రామ సర్పంచ్ లక్ష్మి ప్రవీణ్ రెడ్డి, ఉపసర్పంచ్ మాంధపురం గోపాల్, పంచాయతీ సెక్రటరీ ఆనంద్ లకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్నరు మద్యపానం వల్ల, యువత, పెద్దలు మధ్యానికి బానిస అవుతున్నారు. కుటుంబాలు నాశనం అవ్వడంతో పాటు అతి చిన్న వయసున్న యువత సామాజిక స్పృహ కోల్పోతున్నారు, విద్య వికాసానికి దూరమవు తున్నారు. కాబట్టి ఇట్టి విషయాన్నీ అంబేద్కర్ సంఘం, గ్రామ యువత వెంటనే నిషేదించాలి అని తీర్మానం చేశారు. ఇవిషయం పట్ల గ్రామ పంచాయతీ పాలక వర్గం వెంటనే చర్యలు తీసుకొని కోరగా సానుకూలంగా స్పందించిన పంచాయతీ పాలకవర్గం సభ్యు లు ఉగాది రోజు వరకు అన్నీ బెల్టు షాపులు బంద్ చేస్తాశీ అని మాట ఇవ్వడంతో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామ యువత హర్షం వ్యక్తం చేశారు.



# విద్యార్థులేఉపాధ్యాయులుగా మారిన వేళ...

నారాయణఖేడ్ మార్చ్ 12 (జనం సాక్షి) నారాయణఖేడ్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, కలెక్టర్ గా అభిలాష్, విద్యాధికారిగా అనిల్, మండల విద్యాధికారిగా రాకేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా హర్షిత, ఉపాధ్యాయులుగా నైనా, సాయి సుచిత్ రెడ్డి, అక్షయ్, మనోహర్, సతీష్, అమూల్య, అఖిలేష్, భీమ్రావు సాయి విగ్నేష్, రిశ్వంత్ లు వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగు భాయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, కాశీనాథ్, దుర్గం పండరి, గంగా మోహన్, ఉన్నత పాఠశాల బృందం సాయిలు, గోవింద్, కిష్టయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్ రాథోడ్, పరశురాం, శంకర్రావు గారు విద్యార్థులకు మెమొంటోలు అందజేసి అభినందించనైనది సాంస్కృతిక




కార్యక్రమాలు కూడా ప్రదర్శిం చనైనది గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల కార్యక్రమాలను తిలపించి అభినందనలు తెలియజేశారు.



# హరీష్ రావు కృషితో సాగు నీరు..

– కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించిన గుర్రాల గొంది, గంగాపూర్ గ్రామాల గ్రామస్తులు

సిద్దిపేట బ్యూరో, మార్చి 12 (జనంసాక్షి)

సిద్దిపేట నియోజకవర్గ రైతుల పట్ల హరీష్ రావుకు 24 గంటల పాటు దృష్టి ఉంటున్నట్లు సర్పంచులు భవాని వేణు యాదవ్ స్వప్న హరీష్ తెలిపారు. వచ్చే యాసంగి నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న కాల్వ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామ శివారు లోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. కాల్వ పెండింగ్లో ఉండటంతో హరీష్ రావు సొంత నిధులతో కాల్వ పనులు ప్రారం భించి రైతులకు సాగునీరు అందించినట్లు తెలిపారు. సుమారుగా రెండు లక్షల రూపాయలు హరీష్ రావు ఖర్చులకు ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించు కోవడంలో పూర్తిగా విఫలమైనట్లు మండిపడ్డారు. రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతుందని మండిపడ్డారు. సొంత నిధులతో హరీష్ రావు రైతులకు కష్టాలు తీర్చినట్లు తెలిపారు .రెండు లక్షల రూపాయలు రైతులకు కాలువ పనులకు ఇచ్చిన హరీష్ రావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

మునిపల్లి, మార్చి 12 (జనం సాక్షి)

మండల కేంద్రమైన మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు ఒకరోజు పాఠాలు బోధించారు. గురువారం పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యా యులు చంద్రమౌళి,సుభాష్ రావ్,మల్లికార్జున్,తుల్జయ్య తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

మార్చి 17వ తేదీన చలో హైదరాబాద్

నర్సాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం

సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

నర్సాపూర్, మార్చి 12 (జనం సాక్షి) గత ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలని సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పై అసెంబ్లీ సమావేశంలో మాట్లాడాలని గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కార్యాలయంలో వినతి పత్రం అందచేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నెల ఐదో తారీకు లోపు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, జీతాల పెంపుదల ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు.గత మూడు నెలల నుండి జీతాలు రాక కార్మికులు అర్ధ ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని వినతి పత్రాలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 17 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ సాగర్ చెరువులో మృతదేహం లభ్యం

సంగారెడ్డి టౌన్ మార్చి 12 (జనం సాక్షి) సంగారెడ్డి పట్టణంలోని గురువారం నాడు ఉదయం 10.00 గంటలకు సంగారెడ్డి పట్టణ శివారులో గల మహబూబ్ సాగర్ చెరువులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు 30 నుండి 35 సంవత్సరాలు కలిగి ఉండి చనిపోయి ఉండగా, స్థానికులు గమనించి పోలీస్‌లకు సమాచారం, ఇవ్వగా సంఘం స్థలానికి చేరుకొని పరిశీలించగా, అట్టి గుర్తుతెలియని వ్యక్తిని చెరువులో నుండి స్థానికుల సహాయంతో బయటకు తీసి చూడగా, ఒంటిపై కేవలం చాక్లెట్ కలర్ రంగు గల డ్రాయర్ ఉన్నది. చెరువు ఒడ్డున మెట్లపై బట్టలు ఆరేసి ఉన్నాయి. వ్యక్తి చెరువు దగ్గరికి స్నానం చేయుటకు లేదా కాల కృత్యాలకు వెళ్లి కాలుజారి ప్రమాదవశాత్తు చెరు నీటిలో పడి చనిపోయి ఉండవ చ్చునని పట్టణ ఇన్స్పెక్టర్ పి రాము నాయుడు తెలిపారు. కేసు నమోదు దర్యాప్తు చేతీ శాను మృతదేహాన్ని



పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పటాన్చెరులో మహిళా దినోత్సవ సంబరాలు



పటాన్చెరు మార్చి 12 (జనంసాక్షి) పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది మహిళలు కార్యక్రమానికి హాజరయ్యారు.సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రముఖులచే ఉపన్యాసాలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలు అందరిని ఉత్సాహపరిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళా విద్యావంతురాలు అయితే ఒక తరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. సర్వైకల్ క్యాన్సర్ విముక్తి కోసం ప్రభుత్వం అందిస్తున్న హ్యూఎ వ్యాక్సిన్ ను బాలికలతో మొదలు మహిళలందరూ వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన పక్షంలో పటాన్చెరు నియోజకవర్గంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి మహిళకు వ్యాక్సిన్ అందిస్తామని హామీ ఇచ్చారు.

గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు కేంద్రంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆడ కూతురు ఉన్నత చదువులు చదువుకోవాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ఆధునిక వసతులతో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటిల్లు నుండి అంతరిక్షం వరకు తమ సత్తా చాటుతున్న నేటికీ గృహ హింసకు గురి కావడం బాధాకరమన్నారు. మహిళల పట్ల మార్పు తమ గృహాల నుండే మొదలు కావాలని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో మహిళల ఆర్థిక సమృద్ధికి పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు. ప్రముఖ వైద్యులు, ఎమ్మెల్యే జిఎంఆర్ కోడలు గూడెం కిరణ్మయి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా విజయం వెనుక ఎందరో మహిళల త్యాగం నెలకొని ఉందని తెలిపారు. మహిళ ఆర్థిక అభ్యున్నతి, ఉన్నత అవకాశాలు పొందాలంటే సంపూర్ణ సహకారం అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుటుంబానికి వెన్నెముకగా నిలిచే మహిళ తన ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం విధిగా ఆరోగ్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హ్యూఎ వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని కోరారు. అవసరమైన పక్షంలో జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు మహిళల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో బాల్యం నుండే అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం డాక్టర్ కవితా రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆర్తి, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి లు ప్రసంగించారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## 17న మల్దకల్ లోపశువుల సంత పునర్ ప్రారంభం




మల్దకల్ మార్చి 12 (జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మేజర్ గ్రామపంచాయతీ జిల్లాలోని ఏకైకంగా ఒకటి ఉంది. ఈనెల 17వ తేదీన మంగళవారం రైతు సంబరాల ప్రాంగణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక భాగంలో పశువులు, గొర్రెలు,మేకలు, కోళ్ల సంత పునర్ ప్రారంభమవుతుందని గ్రామ సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ గోపాల్,పంచాయతీ కార్యదర్శి మాబి తెలిపారు. కావున వ్యాపారస్తులందరూ తమ వ్యాపారాలు కొనసాగించి మల్దకల్ గ్రామ అభివృద్ధి తోడ్పడి రైతులు, వ్యాపారస్తులు సహకరించాలని వారు కోరారు.గతంలో పశు వులు గొర్రెలు,మేకలు సంత కొనసాగేది.కానీ మధ్యలో ఆగిపోవడంతో మళ్లీ సంతను పునర్ ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు.

## వేసవిలో విద్యుత్ అంతరాయం కలగకూడదు

### - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, మార్చి 12 (జనంసాక్షి): రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ డిఈ, ఏఈ, సిబ్బందితో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఎక్కడైనా అంతరాయం కలిగితే అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. పాడైన విద్యుత్ లైన్లు, స్తంభాలను గుర్తించి మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల సిబ్బంది సేవాభావంతో స్పందిస్తూ మెరుగైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

### వంద శాతం విజయం సాధించాలి : ఎంఇఒ

మహమ్మదాబాద్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నాడు పదివ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని,ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా,పరువురు విద్యార్థులు మాట్లాడుతూ.. విద్యార్థులు గత స్మృతులు స్నేహితులతో గడిపిన క్షణాలు, ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు తలుచుకొని,పాఠశాలను వీడాలంటే చాలా బాధాకరం అన్నారు.మండల విద్యాధికారి ఎంఈఓ,రాజు నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో పదోవ తరగతి పరీక్షలు రాసి పరీక్షల్లో వంద శాతం విద్యార్థులు విజయం సాధించాలని అన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో పాస్ అయిన తర్వాత ఎక్కడ పోయినా ఉపాధ్యాయులు చెప్పే పాటలు శ్రద్ధగా విని ఉపాధ్యాయులతో క్రమశిక్షణగా విద్యార్థులు మెలగాలన్నారు. విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో పెద్ద సంఖ్యలో విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మన్గా డాక్టర్ జే రామ్మోహన్

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 12(జనం సాక్షి): టిపిసిసి అనుబంధమైన డాక్టర్స్, మెడికల్, హెల్త్ విభాగం జిల్లా చైర్మన్ గా డాక్టర్ జె రామ్మోహన్ నియమితులయ్యారు. టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం.రాజీవ్ నియామక పత్రం జారీ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ రామ్మోహన్ కు డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్ నియామక పత్రం అందజేశారు. జిల్లాలో డాక్టర్స్, మెడికల్ సెల్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, రాజేందర్ రెడ్డి, సీజే బెనహర్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, లింగం నాయక్, డాక్టర్ విజయ్ కాంత్, డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ రఘు సుప్రీత్, డాక్టర్ సంపత్ , మాజీ తహసిల్దార్ చెన్న కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.




## సిసి రోడ్ల నిర్మాణానికి రూ.1.25 కోట్లు నిధులు



హత్నూర, మార్చి 12 (జనం సాక్షి) : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా హత్నూర మండలానికి రూ. 1కోటి 25లక్షలు నిధులు మంజూరయ్యాయని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల ంలోని వివిధ గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులను వెచ్చిం చనున్నట్లు వారు పేర్కొన్నారు.రవాణా వ్యవస్థను మెరుగు పరచడం కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేసిన రాజిరెడ్డికి,టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎమ్ఎ. హకీమ్,పార్టీ మండలాధ్యక్షుడు కర్రె కృష్ణలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానించిన సర్పంచ్

మునిపల్లి, మార్చు 12( జనం సాక్షి) మహిళా దినోత్సవం పురస్కరించుకొని మునిపల్లి సర్పంచ్ రాజగోని సౌందర్య నరేందర్ గౌడ్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు మాధవి,కల్పన,ఉషశ్రీ,స్వరూప రాణి,శైలజ, మధురిమ, కవిత, అరుణ కుమారి, బుష్రా, అంగన్వాడీ ఉపాధ్యాయులు భ్రమరాంబ,వెంకటమ్మ, ఉమారని,శివలీలకి గ్రామ సర్పంచ్ సౌందర్య నరేందర్ గౌడ్ చేతుల మీదుగా పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు.



# ప్రజా పాలనను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 12(జనం సాక్షి): సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్, మున్సిపల్ చైర్మన్‌లు, మేయర్‌లకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి,పాల్గొన్న ఎస్.పి.డి.జానకిరాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, పురపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ మమత,భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ ముడా వత్ బాల్కోటి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, తదితరులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు రాష్ట ముఖ్యమంత్రి ప్రజా పాలన ప్రగతి పాలన 99 రోజుల కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అనంత మారుతి గార్డెన్, పంక్షన్ హాల్‌లో సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్, మున్సిపల్ చైర్మన్ లు,మేయర్ లకు నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమం కు జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించి శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు పది అంశాలతో షెడ్యూల్ ప్రకారం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. మండలంలో ఎం.పి.డి.ఓలు, గ్రామంలో పంచాయతీ కార్యదర్శి షెడ్యూల్ వారీగా ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ప్రాంతాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమస్యలు ఎదురైతే జిల్లా పరిపాలన పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ ఖుష్బూ గుప్తా హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగస్వాములై సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు. దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను రూపొందించిందని అన్నారు.

ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా పట్టణాలు, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని




అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌గా 5 దశల్లో 10 ప్రాధాన్యత అంశాలతో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు. ఏప్రిల్2 గ్రామసభలు గ్రామస్థాయి, ఏప్రిల్ 16 మండల, మే 2 నియోజకవర్గస్థాయి, మే 22 జిల్లాస్థాయి, జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమా లను.. ప్రజా ప్రతినిధులు, అధికారులు, అందరం అంకిత భావంతో పని చేసి విజయవంతం చేద్దామని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్‌ాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ, ఆర్.డి.ఓ ఈ. నవీన్, ఇంచార్జ్ డి.పి.ఓ జెడ్. పి.సి.ఇ.ఓ వెంకట్ రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్‌ము బాల్కోటి, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, జిల్లా అధికారులు,పాల్గొన్నారు.

## నేటి బాల బాలికలే రేపటి శాస్త్రవేత్తలు

నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, మార్చి 12 (జనంసాక్షి): నేటి బాల బాలికలే భావితరాల శాస్త్రవేత్తలు అని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం ఎర్రగడ్డ కాలనీలోని సిఎన్ఆర్ మెమోరియల్ హై స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీసే దిశగా సైన్స్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహించడం విద్యార్థులలో నూతనత్తేజాన్ని నింపుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం చాలా అభివృద్ధి సాధిం చిందని భారతదేశం కూడా ప్రపంచం మెచ్చుకోదగ్గ శాస్త్రవేత్తలను తయారు చేయాలంటే విద్యార్థి దశనుండే పిల్లలకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు తాము చదువుకున్న అంశాల పైన ప్రయోగాలు చేస్తూ అవగాహన పెంచుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. 250మంది విద్యార్థులతో 200 అంశాలతో ప్రయోగాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర ఎంఈఓ కురుమయ్య విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ హజీరా, చంద్రకళ, సి. భాస్కర్ రావు, వెంకటేశ్వరరావు, కవిత, ఉపాధ్యాయులు శ్రీశైలం, రాజు, ఉపేందర్, భూపాల్, స్వాతి, స్వాతి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశం



రేవల్లి, మార్చి 13 (జనంసాక్షి) ఏదుల గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమైన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం ఏదుల మండల కేంద్రానికి చెందిన గనోజి బిక్షపతి తండ్రి రామస్వామి (46), కులం వడ్ల వృత్తి కార్పెంటర్, తేదీ: 03.03.2026 రోజు రాత్రి 8:30 సమయంలో తాగి ఇంటికి వచ్చి తన భార్య ఉమాదేవితో గొడవపడ్డాడు. అందరు నిద్ర పోయిన సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలలో, బంధువుల ఇండ్లలో వెతికిన అతని ఆచూకీ లభించకపోవడంతో అతని భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పరీక్షల కేంద్రానికి 9:30 గంటల్లోగా విద్యార్థులు చేరుకోవాలి**

**ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతించారు**

**పదో తరగతి పరీక్ష రాయనున్న 1542 మంది విద్యార్థులు**

**మండల విద్యాధికారి ఖాజా మీరోద్దిన్**



మఖ్తల్, మార్చి 12 (జనంసాక్షి) మార్చి 14వ తేదీ నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసి నట్లు మండల విద్యాధికారి ఖాజా మీరోద్దిన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 290, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 280, గవర్నమెంట్ హైస్కూల్లో 240, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో 195, శ్రీ చైతన్య హై స్కూల్ లో 300, కృష్ణవేణి హైస్కూల్లో 237 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని, ఈ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పరీక్షకేంద్రంలో అన్ని రకాల మౌలికవసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా విద్యాధికారి వంద రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఉదయం, సాయంత్రం ప్రతి విద్యార్థి పాస్ అయ్యే విధంగా సన్నద్ధం చేయడం జరిగిందన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలలను సందర్శించినప్పుడు విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో, పరీక్షలలో ఏ ఏ అంశాల నుండి ప్రశ్నలు వస్తాయో సూచించడం జరిగిందన్నారు. బోర్డు ఎగ్జామ్ మొదటిసారి రాస్తున్నప్పటికీ భయాందోళనల కు గురికాకుండా స్వేచ్ఛగా పరీక్షలు రాయగలరని తెలిపారు. పరీక్ష పరీక్షకు మధ్య ఉన్న ఖాళీ రోజులలో పాఠశాలకు వెళ్లి ఆ విషయ ఉపాధ్యాయులు చెప్పే విషయాలను తూచా తప్పకుండా పాటించి ఎక్కువ మార్కులు తెచ్చుకునే విధంగా కష్టపడగలరని సూచించారు.

## సొంత మండలానికి రోడ్డు వేసుకోలేని ఎమ్మెల్యే రూ.1000 కోట్ల నిధులెట్లా తెస్తాడు ?

**బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ**




వనపర్తి బ్యూరో మార్చి 12 జనం సాక్షి సొంత మండలానికి రోడ్డు వేసుకోలేని, ఎమ్మెల్యే 1000 కోట్ల నిధులెట్లా తెస్తాడని వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ విమర్శించారు. గురువారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడారు. మూడేళ్లయిన సొంత మండలానికి బీటి రోడ్డు వేసుకోలేని శాసనసభ్యులు నియోజకవర్గానికి 1000 కోట్ల నిధులు తెచ్చారంటే నమ్మడానికి వనపర్తి ప్రజలు అమాయకులు కాదని ఎద్దేవా చేశారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు భాషెట్టి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేయించండి

నారాయణపేట మార్చి 12(జనం సాక్షి): నాలుగో తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కొరకు చివరి రోజు కావున ఎక్కువ సంఖ్య లో రిజిస్ట్రేషన్ చేయించాలని డివైఎస్ఓ ఒక ప్రకటనలో పిఈటిలను కోరారు. ఈ నెల 13 నుంచి 17వరకు మండల స్థాయిలో సెలక్షన్స్ నిర్వహించబడునని తెలిపారు. ప్రతి మండలంలో కనీసము 20 మంది బాలురు 20 మంది బాలికలు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండా లనీ, వారిలో నుండి పదిమంది బాలురు పదిమంది బాలికలను జిల్లాకు ఎంఈఓ లాగిన్ ద్వారా పంపించాలనీ తెలిపారు, ఒకవేళ మండల స్థాయిలో సంఖ్య తక్కువ ఉన్నచో నేరుగా జిల్లా స్థాయి పోటీలకు పంపించబడునని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు ఈనెల 31న స్థానిక జిల్లా కేంద్రంలోని మినీ స్టేడి యంలో ఉదయము 9 గంటల నుండి సెలక్షన్స్ ఉంటాయనీ తెలిపారు.

## గవర్నర్ శుక్లాను కలిసిన నాగురావు నామాజీ

నారాయణపేట మార్చి12 (జనం సాక్షి):తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా బాధ్యతలు చేప ట్టిన శివప్రతాప్ శుక్లా ను బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ మర్యాద పూర్వకంగా కలి శారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యే చింతల రామచంద్రారె డ్డి,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి ఇతర రాష్ట్ర బిజెపి నాయకు లు పాల్గొన్నారు.



# డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 12(జనం సాక్షి): నారాయణపేట జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని జిల్లా ఎస్పీ తెలి పారు. ప్రజలు నేరుగా పోలీస్ ఉన్నతాధికారులను సంప్ర దించి తమ సమస్యలను తెలియజేసే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగప డుతోందని ఆయన పేర్కొ న్నారు.గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్ర మంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు, ఫిర్యాదు దారులు స్వయంగా ఎస్పీకి ఫోన్ చేసి తమ సమ స్యలను నేరుగా వివరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 21 ఫోన్ కాల్స్ వచ్చి నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులు తమ ప్రాంతాల్లో ముందస్తు దొంగతనాల నివారణ కోసం రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని కోరారు. భూ తగాదాలకు సంబం ధించిన సమస్యలు రావడం జరిగింది, గతంలో జరిగిన దొంగతన కేసుల్లో నిందితు లను ఇప్పటివరకు పట్టుకో లేదని కొందరు ఫిర్యాదు చేశారు. అలాగే కోస్గి పట్ట ణంలో సంత రోజుల్లో ట్రాఫిక్ జామ్ ఎక్కువగా అవుతుం దని, పోయిన సెల్ ఫోన్లు ఇప్పటివరకు ట్రేస్ కాలేదని, కొన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యా దు చేసినప్పుడు సరైన స్పందన ఇవ్వడం లేదని కూడా పలువురు తమ సమస్యలను తెలియజేశారు.

ఈ సమస్యల న్నింటినీ జిల్లా ఎస్పీ స్వయంగా నోట్ చేసుకొని సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీస్ అధికారుల ద్వారా పరిశీలించి త్వరి తగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలి పారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజల పక్షానే పనిచేస్తు ందని, ప్రజలకు న్యాయం చేయడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీసు లను సంప్రదించాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకురా వాలని ఆయన ఆకాంక్షించారు.

# ఛలో బడంగ్ పేట్ బహిరంగ సభను విజయవంతం చేయండి

## బహుజన రాజకీయ యుద్ధ భేరి గోడ పత్రిక విడుదల

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



మక్తల్, మార్చి 12 (జనంసాక్షి) ఈ నెల 15వ తేదీన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) హైదరాబాద్ లో నిర్వహించబోయే ఛలో బడంగ్ పేట్ రాజకీయ యుద్ధ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురు వారం మక్తల్ పట్టణంలోని పార్టీ కార్యాల యంలో బహిరంగ సభ గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని మెజారిటీ వర్గాలైన బహుజన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపించడమే బీఎస్పీ లక్ష్యమన్నారు. ఆధిపత్య కుల పార్టీలైన బీజేపీ కాంగ్రెస్ పార్టీలు నేటికి బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలను అణచివేస్తూ రాజ్యాధికారం సాధించి బహుజనుల్ని బానిసలుగా చేస్తున్నాయన్నారు. కేవలం ఓట్లకోసమే పేద ప్రజలకు పథకాల పేరుతో మభ్యపెట్టే మోసం చేస్తున్నారని ఆరోపించారు. బహుజన రాజ్యం వస్తేనే పేదల బ్రతుకులు మారుతాయని, అది బీఎస్పీ ద్వారానే సాధ్యమన్నారు. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ లోని బడంగ్ పేట్ లో నిర్వహించే బహిరంగ సభకు జిల్లాలోని బహుజన ప్రజానీకం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ జుట్ల నరేందర్, బీఎస్పీ నాయకులు పరశురామ్, అజయ్ కుమార్, తిరుపతయ్య, భీమయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎం జెఆర్



ఊర్కొండ మార్చి 12 (జనం సాక్షి) మండల కేంద్రంలో మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో అభివృద్ధి పనులను చేపడుతున్నామని బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నారు. ఊరుకొండ మండలంలోని మాదారం పరిధిలోని చెన్నాయపల్లిలో ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో ఐదు లక్షల ఎంపి నిధులతో సిసి రోడ్ల ప్రారం భోత్సవం ముచ్చర్ల జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పరశురాములు, ఉపాధ్యక్షులు వెంకటేష్, రవీందర్ భూత్ అధ్యక్షులు మల్లేష్, రవీందర్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,శ్రీను చలపతి తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం



చిన్నంబావి మార్చి 12 జనం సాక్షి వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం, దగడపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన మహేష్ కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలవాలని భావించారు 2008-2009 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. దగడపల్లి గ్రామానికి చెందిన 2008--2009 బ్యాచ్ మిత్రులు కలిసి మరణించిన మిత్రుని కుటుంబానికి ?35,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, తమతో కలిసి చదువుకున్న మిత్రుడు ఇక లేడనే విషయం ఎంతో బాధాకరమని తెలిపారు. అతని కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో కొంతైనా ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో అందరూ కలిసి తమ వంతు సహాయం అందించినట్లు చెప్పారు. మిత్రత్వానికి నిదర్శనంగా చేసిన ఈ సహాయాన్ని గ్రామస్తులు అభినందించారు. అలాగే మరణించిన మిత్రుని కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని మిత్రులు పేర్కొన్నారు. హరుణ్ పాషా, శివ కుమార్ యాదవ్, చక్రిధర్ రెడ్డి, రాకేష్ యాదవ్, రామకృష్ణ రెడ్డి, రాజశేఖర్ చారి, చాకలి రాజు, అశోక్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హాల్ టికెట్ల అందజేత



మల్లకల్ మార్చి 12(జనంసాక్షి) మండలంలోని స్థానిక పియం శ్రీ మల్లకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారంపదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సురేష్ విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భం గా విద్యార్థులకు పరీక్షల ప్రాముఖ్యతను వివరించి,పరీక్ష వ్రాసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అదేవి ధంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోని పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగమ విద్వత్ సదస్సులో శివకుమార్ శర్మకు గోల్డ్ మెడల్

వెల్దండ మార్చి 12 (జనంసాక్షి) : తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన 31వ విద్వత్ సదస్సులో వెల్దండ మండల గుండాల గ్రామంలో గల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు రాగిచెడు శివకుమార్ శర్మ.. శైవాగమ విభాగంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై బంగారు పతకం సాధించడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో 1969 నుంచి నిర్వహిస్తున్న వార్షిక ప్రతిభ సత్కారము లేదా విజ్ఞాన పీఠం ధర్మగిరి ప్రధాన చార్యులు శివ సుబ్రహ్మణ్య అవధానిచే శివకుమార్ శర్మ వార్షిక పండిత ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మన ప్రాంతానికి చెందిన గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ఇలాంటి పురస్కారం లభించడం గర్వకారణం అని పలువురు పూజారులు, నాయకులు ఆయనను ప్రశంసించి హర్షం వ్యక్తం చేశారు.



# విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలి



ఎంఈవో రఘునందన్ శర్మ
పట్టెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ వారాంత శిబిరం ఘనంగా ముగింపు
సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థులు

నాగర్ కర్నూల్, మార్చి 12 (జనంసాక్షి): బిజినపల్లి మండలం పట్టెం గ్రామంలో పాలెం శ్రీ వెంక టేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి మండల విద్యాధికారి (ఎంఈవో) రఘున ందన్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో రాణించా లంటే సేవాభావం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనడం విద్యార్థుల అదృష్టమని, ఇలాంటి శిబిరాలు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలం టీర్లకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను కళాశాల తరపున శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్, గ్రామ నాయకులు శంకర్, వార్డు సభ్యులు కళ్యాణ్, పద్మ, పార్వతి, శివ, మంజుల, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కళాశాల అధ్యాపకులు డా. రాధాకుమారి, డా. స్వప్న, కవిత, యాదగిరి, మనోజ్, ప్రవళిత, స్వప్న, ప్రకాష్ బాబు, మహేశ్వర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు

### బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య



సదాశివపేట మార్చి 12(జనం సాక్షి) గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య పేర్కొన్నారు.మెదక్ పార్లమెంట్ పరిధిలోని సంగారెడ్డి జిల్లా లోని వివిధ గ్రామాలకు నిధులు మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘు నందన్ రావు కృషితో గ్రామాల్లో సిసి రోడ్లుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సదాశివపేట మండలంలోని నాగ్సన్ పల్లి,కొల్కూర్, ఏటిగడ్డ సంఘం, బొబ్బిలిగామ, అంకెలపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు గ్రామానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు మండల తరపున ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణీ

### మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్



జనం సాక్షి మార్చి12 నర్సాపూర్ నర్సాపూర్ పట్టణంలోని పాఠశాలలను సందర్శించి పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నులు ఇతర అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు గురువారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాత తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుధీర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన రోడ్డు భద్రతపై అవగాహన

జనంసాక్షి మార్చి 12 నర్సాపూర్ విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగిందని సీఐ జాన్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నర్సాపూర్ పట్టణంలోని నలంద హై స్కూల్ నర్సాపూర్ సమీపంలోని కాగజ్ మద్దూర్ లో గల జడ్పీ హెచ్ పి ఎస్ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు పదవ తరగతి జరగబోయే పరీక్షకు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎస్ ఐ పి జగన్నాథం అధ్యాపకుల బృందం తదితరులు పాల్గొన్నారు




## మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం : సర్పంచ్ గోద శ్రీశైలం

మిడ్జిల్, మార్చి 12 (జనం సాక్షి) గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళ సంఘాలను బలోపేతం చేయడానికి ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుంది.అని సర్పంచ్ గోద శ్రీశైలం.అన్నారు. మండలంలో మసిగుండ్ల పల్లి గ్రామం లో మహిళా సంఘాల అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘం భవనం నిర్మాణానికి గురువారం మహిళా సంఘం సభ్యులు వార్డు మెంబర్లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోద శ్రీశైలం. మాట్లాడుతూ, గ్రామాలలో మహిళా సంఘం సభ్యులకు భవనాలు లేక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధికి మహిళలు సహకరించాలని కోరారు.



రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## ప్రమాణ స్వీకారానికి తరలిన కాంగ్రెస్ నాయకులు



బెజ్జంకి,మార్చి12,(జనం సాక్షి): మండల కేంద్రం నుండి టీపీసీసీ ఎస్సి సెల్ చైర్మన్ గా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా గురువారం భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు బెజ్జంకి మండలం నుండి హైదరాబాద్ మహానగరానికి అభిమాన నాయకుని ప్రమాణస్వీకారోత్సవాన్ని కనులారా చూసేందుకు తరలి వెళ్లారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు పెద్ద సంఖ్యలో వాహనాల్లో హైదరాబాద్‌కు వెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ బాధ్యతలు లభించడం పార్టీ కార్యకర్తలకు గర్వకారణమని తెలిపారు.తరలి వెళ్లిన వారిలో ఏ.ఎం.సి చైర్మన్ పులిక్రిష్ణ,మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు దామోదర్,ఏ.ఎం.సి వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,వార్డు సభ్యులు, భారీగా కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### మునిపల్లి మండల వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలు

### హాజరుకానున్న 554 మంది విద్యార్థులు

### మునిపల్లి ఎంఇఒ భీమ్ సింగ్



మునిపల్లి, మార్చ్ 12 (జనం సాక్షి) ఈనెల 14 నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మునిపల్లి మండల విద్యాధికారి భీమ్ సింగ్ పేర్కొన్నారు. గురువారం మునిపల్లి ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి ఏప్రిల్ 13 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 4 పరీక్ష కేంద్రాలు మునిపల్లి మోడల్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల బుదేరా , జిల్లా పరిషత్ హై స్కూల్ కంకోల్ , జిల్లా పరిషత్ పాఠశాల పెద్ద చెల్మెడ కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంకల్ కేంద్రంలో 130 మంది, బుదేరా జూనియర్ కళాశాలలో 128 మంది, పెద్ద చెల్మెడ పాఠశాలలో 113 మంది, మునిపల్లి మోడల్ పాఠశాలలో 183 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానిన్నట్లు తెలిపారు. 4 పరీక్ష కేంద్రాలకు గాను 4 గురు చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు డిపార్టుమెంట్ అధికారులతో పాటు ఇన్విజిమేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఎంఈఓ సూచించారు.

## నేడు శ్రీ కోదండ రామస్వామి ఆలయ జాతర వేలం పాటలు

లింగాల, మార్చి 12 (జనం సాక్షి) లింగాల మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ జాతర ఉత్సవాల నిర్వహణలో భాగంగా శుక్రవారం వివిధ విభాగాలకు బహిరంగ వేలం నిర్వహిం చనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ పూజారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ జరుగుతుంది. తేదీ:13-03-2026, శుక్రవారం ఉదయం 10:00 గంటలకు. వేదిక: లింగాల గ్రామ పంచాయతీ కార్యాలయం. వేలం అంశాలు, డిపాజిట్ వివరాలు కొబ్బరికాయల వేలం: డిపాజిట్ ధర రూ. 15,000/- చెల్లించాల్సి ఉంటుంది.తై బజార్ వేలం: డిపాజిట్ ధర రూ. 10,000/- చెల్లించాల్సి ఉంటుంది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేలం పాటల్లో పాల్గొనదలచిన వేలందారులు, వ్యాపారస్తులు నిర్ణీత సమయానికి డిపాజిట్ సొమ్ముతో హాజరుకావాలని ఆలయ కమిటీ కోరింది.



## చింత చెట్టుపై నుండి పడి యువకుడి మృతి

అల్లాదుర్గం మార్చి 12 (జనంసాక్షి) ప్రమాదవశాత్తు చింత చెట్టు పై నుండి కాలుజారి కింద పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన అల్లాదుర్గంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా, బాన్సువాడ మండలం, ఇస్మాంపూర్ కు చెందిన రాజనాల హరికృష్ణ (27) తన భార్య శ్రావణి తో కలిసి మూడు రోజుల క్రితం అల్లాదుర్గం మండలానికి చెందిన అనిల్ రెడ్డి మామిడి తోటలో పని చేయడానికి వచ్చారు. గురువారం ఉదయం తోటలో గల చింత చెట్టుపై ఎక్కి చింత కాయలను తెంపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తలకు తీవ్రమైన రక్త గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే పెద్దశంకరం పేట లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కొరకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డ్యూటీ డాక్టర్ పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి సత్తవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అనుమానస్పద స్థితిలో ఇటుక బట్టి కూలి మృతి

కృష్ణ, మార్చి 12 (జనం సాక్షి ): కృష్ణ మండలం హిందూపూర్ శివారులోని ఇటుక బట్టిలో పని చేస్తున్న వలస కూలీ కార్మికుడు అనుమానస్పద స్థితిలో మరణించారు.రంజిత్ వైద్యనాథ్ మస్కే వయస్సు 20 సంవత్సరాలు మహారాష్ట్రకు చెందిన వ్యక్తి హిందూపూర్ లో గల ఎస్ ఎం ఇటుక బట్టిలో పనిచేయు చున్నాడు . ఇంట్లో గొడవ పడి మద్యం తాగి అర్ధ రాత్రి క్షణికావేశంలో గురువారం ఉరి వేసుకొని చనిపోయాడు.మృతుడి తండ్రి వైద్యనాథ్ శ్రీపతి మస్కే ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపినారు.

# సమాజ సేవలో కార్పొరేట్ సంస్థల పాత్ర ప్రశంసనీయం



## మంత్రి దామోదర రాజనర్సింహ


సంగారెడ్డి, మార్చి12 ( జనం సాక్షి )
కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. తోషిబా ట్రాన్స్మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు అందజేసిన రెండు బస్సులను గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మరియు జోగిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్‌లకు ఆ బస్సులను కంపెనీ డైరెక్టర్ మారుమోటో చేతుల మీదుగా మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్ విద్యార్థుల రవాణా సౌకర్యార్థం అందజేసిన ఈ బస్సుల ద్వారా వారికి ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇటువంటి సహకారం అందించడం ద్వారా సంస్థ సమాజం పట్ల తన బాధ్యతను చాటుకుందని ఆయన అభినందించారు. అదేవిధంగా బిడెకన్నె మహిళా సంఘం సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పించేందుకు తోషిబా సంస్థ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అందజేసిన మినీ వ్యాన్‌ను (టాటా ఎ సి ఇ ) మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా మహిళా సంఘం ఉత్పత్తుల విక్రయాలు పెరగడమే



కాకుండా, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుశీల, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, జోగిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, బిడెకన్నె మహిళా సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



చేర్యాల (జనంసాక్షి) మార్చి 12 : చేర్యాల మండల కేంద్రంలోని రేణుక గార్డెన్ లో నర్సాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ డైరెక్టర్ ఈర్రి రాంరెడ్డి కుమారుడు వికాస్ రెడ్డి-అశ్విని ల వివాహా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కొమురవెల్లి మండలనికి చెందిన కొమురవెల్లి దవస్థాన డైరెక్టర్ సార్ల లింగం--కృష్ణవేణి దంపతుల పెద్ద కుమార్తె లాస్య--శ్రీనివాస్ వివాహ వేడుకలతోపాటు పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలకు చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి,మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి,మల్లన్న ఆలయ చైర్మన్ గంగం నరసింహ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగ రావు, అందె నాని బాబు, లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, కోయడ శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య, చెరుకు రమణారెడ్డి, కాశెట్టి ఉపేందర్, మల్లం బాలయ్య, జంగని రవి, తురాయి నవీన్ గౌడ్, స్వాములపల్లి రమేష్, కోళ్ల సాయిలు, ఎరుపుల రాజు, ఉప్పల వంశీకృష్ణ, చింతల పరుశరాములు, మాట్ల మురళి, పుట్ట కనకరాజు, బుడిగె బిక్షపతి,తాటికొండ సదానందం, చంద్రం, గొల్లపల్లి శీను, సార్ల కనకయ్య, ఏసిరెడ్డి మల్లారెడ్డి, విజేందర్ రెడ్డి , చింతల రమేష్ తదితరులు ఉన్నారు.

# హెచ్ పీవీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలి ఎమ్మెల్యే




నర్సాపూర్, మార్చి 12 జనం సాక్షి
గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 15 ఏళ్ల బాలికలందరూ హెచ్ పి వి వ్యాక్సిన్ ను తప్పనిసరిగా వేయించుకోవాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు గురువారం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డ భవిష్యత్తు రక్షణకు ఇది కవచంలా పనిచేస్తుందని తెలిపారు 14 15 ఏళ్ల మధ్య ఉన్న బాలికలందరూ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కన్నీటి 'బోరు' . .కడతేరిన జీవితాలు

## ముగ్గురు పిల్లల్ని తీసుకొని బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన

భూత్పూర్ మార్చి 12(జనం సాక్షి ):)గురువారం నాడు ఓ మహిళ క్షణిక ఆవేశంలో తన ముగ్గురు పిల్లల్ని తీసుకొని బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామంలో చోటు చేసుకున్నది భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం వెల్కిచర్ల గ్రామానికి చెందిన బీరయ్య భార్య జంగమ్మ (40) దంపతులకు జ్యోతి(14). శైలజ (12) జస్వంత్ ముగ్గురు సంతానం ఉన్నారు. కాగా జంగమ్మ భర్త బీరయ్య బుధవారం తమ వ్యవసాయ పొలంలో బోరువెయ్యగా నీళ్లు పడలేదు. దీనితో శుక్రవారం మళ్లీ బోరు వేయుటకు సిద్ధమయ్యారు. జంగమ్మ మళ్లీ బోరు వెయ్యటానికి అడ్డుపడింది అయినా వినిపించుకోకుండా బోరు వేయటానికి



ప్రయత్నం ముమ్మరం చేశాడు తన మాట లెక్క చేయలేదని భర్త మీద కోపంతో తన ముగ్గురు పిల్లల్ని తీసుకుని బావి దగ్గరికి వెళ్లి మొదటగా ముగ్గురు పిల్లల్ని బావిలోకి తోసి తను కూడా బావిలోకి దూకింది. ఈ ఘటనలో ఇద్దరు ఆడపిల్లలు మరియు జంగమ్మ నీటిలో మునిగి చనిపోయారు జస్వంత్ అనే బాలుడు చెట్టు వేరు పట్టుకొని ప్రాణాలతో కేకలు వేయగా చుట్టుపక్కల వారు చూసి బాలుడు ని రక్షించారు భర్తకు సమాచారం ఇవ్వటంతో బావి దగ్గరికి చేరుకొని గ్రామస్తులతో పాటు కలిసి వారిని బయటికి తీశారు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# శిక్షణ తరగతులకు హాజరైన సర్పంచులు

మునిపల్లి, మార్చు 12( జనం సాక్షి )
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమలో భాగంగా గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవగాహన సదస్సుకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన మునిపల్లి మండల సర్పంచులు హాజరైనారు. కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై ప్రజా ప్రతినిధులకు సూచనలు సలహాలు అందించారు.



# అంబరాన్నంటిన నృత్య ప్రదర్శనల సంబురం

## రెండవ రోజు కొనసాగిన కాన్ఫ్లియన్స్ 2కే26

**భూదాన్ పోచంపల్లి , మార్చి 12 (జనం సాక్షి):** మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా సైనిక శిక్షణ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న కాన్ఫ్లియన్స్ 2కే26 రెండవ రోజు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. క్రీడల విభాగంలో 100, 200, 400 మీటర్ల పరుగు పందాలు, షాట్‌పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, కబడ్డీ, క్యారం, చెస్ పోటీలను నిర్వహించారు. రాష్ట్రంలోని 30 గురుకుల మహిళా డిగ్రీ కళాశాలల విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. డిప్యూటీ సెక్రటరీ రుత్మణి, మల్టీ జోనల్ ఆఫీసర్ రజిని, జాయింట్ సెక్రటరీ పి.ఎస్.ఆర్. శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మిస్ ఆర్‌డీసీ పోటీల్లో కూడా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డాన్స్ పోటీలకు కొరియోగ్రాఫర్, డైరెక్టర్ సుచిత్ర చంద్రబోస్ న్యాయనిర్ణేతగా వ్యవహరించగా,




ఫ్యాషన్ వాక్, మిస్ ఆర్‌డీసీ పోటీలకు సినీనటి, బుల్లితెర యాంకర్ రష్మీ గౌతమ్, గీతా మాధురి న్యాయనిర్ణేతగా పాల్గొని విజేతలను అభినందించారు. లిట్ స్పైర్ విభాగంలో నిర్వహించిన యువ కవి సమ్మేళనంలో సినీ గీత రచయిత అనంత శ్రీరామ్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గడ్డం మోహన్ రావు పాల్గొని యువ కవయిత్రుల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆఫీసర్ నిర్మల, జోనల్ ఆఫీసర్ విద్యా విద్యాంజలి, ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.








# రైతుల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### ముగ్గురు ఎస్సీ, ఎస్టీ రైతులకు మినీ ట్రాక్టర్ల పంపిణి
### మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి, మార్చి 12(జనంసాక్షి) :** రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టరేట్ సముదాయ ఆవరణలో ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు మినీ ట్రాక్టర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎస్సీ, ఎస్టీ రైతులకు ఒక్కోటి రూ.4.9 లక్షల విలువ గల 20 హెచ్‌పి కెపాసిటీ మినీ ట్రాక్టర్లను 60 శాతం సబ్సిడీతో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వ్యవసాయం, ఉద్యాన రంగాల అభివృద్ధికి యాంత్రీకరణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ఆధునిక పద్ధతులు, యంత్రాలను వినియోగించి సాగు ఖర్చును తగ్గించుకోవడంతో పాటు ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రైతుల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, రైతులకు అండగా ప్రభుత్వం ఎల్లప్పుడూముందుంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు, డీఆర్‌డీఓ జ్యోతి తదితర జిల్లా అధికారులు, సంబంధిత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రంగంపేటలో శిశుమందిర్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి



**కొల్చారం, మార్చి 12, (జనం సాక్షి):** కొల్చారం మండలంలోని రంగంపేట లో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ హోలరించాయి. ఈ సందర్భంగా శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు నవీన్ కుమార్, పాఠశాల కమిటీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్, నాయకులు ఆర్కే విజయ్ కుమార్, పాఠశాల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకను విజయవంతం చేయండి

### కుమ్మర శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము



**కొండమల్లేపల్లి, మార్చి 12 (జనంసాక్షి):** తొలి తెలుగు కవయిత్రి శ్రీ శ్రీ శ్రీ అతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకను జయప్రదం చేయాలని కొండమల్లేపల్లి మండల కుమ్మర శాలివాహన సంఘం కన్వీనర్ ఏరుకొండ రాము అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల అరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ అతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకను కొండమల్లేపల్లి పట్టణంలోని చౌరస్తాలో శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం లాగా కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ గారి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కొండమల్లేపల్లి మండల పరిధిలోని కుమ్మరి శాలివాహన సంఘం ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కుమ్మరి కులంలో పుట్టి 16వ శతాబ్దపు సుప్రసిద్ధ తెలుగు కవయిత్రిగా ఆమె పేరుందారని అన్నారు. 1440 నుండి 1536 సంవత్సరం వరకు 16వ శతాబ్దపు సుప్రసిద్ధ మహిళ కవిగా శ్రీకృష్ణదేవరాయల కాలంలో జీవించారని అన్నారు. సరళమైన మొల్ల రామాయణం తెలుగులో రచించారని అన్నారు. దైవాంశ సంభూతురాలు కావడంతో తొలి తెలుగు కవయిత్రి గా గుర్తింపు పొందారని అయన అన్నారు.

# కేజీబీవీ సముద్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



**వెల్దండ మార్చి 12 (జనంసాక్షి) :** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో, యుఆర్ఎస్ మరియు సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని గురువారం టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మూడు దశల పోరాటాలలో భాగంగా గురువారం వెల్దండ మండల కేజీబీవీ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బాలరాజ్ మాట్లాడుతూ.. కేజీబీవీ, యుఆర్ఎస్ ,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని , 29 రోజుల సమ్మె కాలానికి వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని ఈ మహిళ ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేస్తూ నైట్ డ్యూటీలను మినహాయింపు చేసి కేర్ టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు. టీఎస్ యు టిఎఫ్ ఆధ్వర్యంలో జరగబోయే జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోరాటాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద్, దేవి ప్రత్యేక అధికారిని స్రవంతి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు ఎమ్మార్సీ సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# అందులో వాస్తవం లేదు

### పాఠశాల నర్సింగ్ అధికారిణిపై ఆరోపణలకు కలెక్టర్ వివరణ



**మెదక్ బ్యూరో (జనంసాక్షి) :** మెదక్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న నర్సింగ్ అధికారిణి ఎం. ఆశా జ్యోతి ప్రవర్తనకు సంబంధించి అందిన ఆరోపణకు సంబంధించి, ఆమె ఇతర విద్యార్థుల ముందు ఒక విద్యార్థినిని తిట్టినట్లు నివేదించబడింది. ప్రాథమిక విచారణలో విద్యార్థిని అనారోగ్యంగా ఉన్నట్లు తేలింది. ఏఎన్ఎం విద్యార్థినికి చికిత్స చేసి, విశ్రాంతి తీసుకుని, నీరుతాగి, పాఠశాలకు తిరిగి వెళ్లే ముందు ఇంటికి వెళ్లి కోలుకోవాలని సూచించింది. ఏఎన్ఎం విద్యార్థినిని తిట్టలేదని, ఆమె ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని, 5-6 రోజుల తర్వాత తిరిగి రావాలని మాత్రమే సూచించిందని కూడా సమాచారం. అయితే, హౌస్ మాస్టర్ జె. అపర్ణ టీజీటీ సంస్కృతం ప్రస్తుతం ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ కోసం అధికారిక విధుల్లో ఉన్నందున, ఆమె తిరిగి వచ్చిన తర్వాత ఈ విషయం ఆమెతో చర్చించారు. ఎటువంటి అపార్థం జరగకుండా ఉండటానికి ఈ విషయాన్ని మరోసారి సమీక్షించారు. ఏడో తరగతి విద్యార్థి వి. మనస్విని పాఠశాలలోనే ఉంది. మా పాఠశాల విద్యార్థిని మనస్విని కొంతమంది మోటివేషన్ చేసి వీడియోలు రికార్డ్ చేసి వైరల్ చేశారు. అందులో వాస్తవం లేదు.